నవీన్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం

- ఘనంగా ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారోత్సవం
- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

షాద్‌నగర్‌టౌన్, జూన్ 13 : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నవీన్‌కుమార్‌రెడ్డిని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అభినందించారు. గురువారం ప్రమాణస్వీకారం అనంతరం షాద్‌నగర్‌కు చేరుకున్న ఆయన్ను పార్టీ కార్యాలయంలో సన్మానించారు. షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. క్రేన్ ద్వారా గజమాలతో సత్కరించారు. పట్టణ ముఖ్యకూడలిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్సీగా నవీన్‌కుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సహకార సంఘాల మాజీ చైర్మన్ రాజావరప్రసాద్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాంబల్‌నాయక్, కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు కిశోర్, కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్, అంతయ్య, నాయకులు శంకర్, యుగేందర్, నర్సింహులు, సుధీర్, నందకిశోర్, అశోక్, నవీన్, దేవేందర్‌యాదవ్, సాయి, శ్రీకాంత్, రాజశేఖర్, నవీన్, అంజి పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో నాయకులు గజమాలతో సన్మానించగా.. విజయ సంకేతం చూపుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కొత్తూరులో..

కొత్తూరు : శాసనమండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి కొత్తూరుకొచ్చిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి యువ నాయకుడు శివచారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా స్వాగతం పలికారు. మున్సిపాలిటీ పరిధిలోని చేగూర్ గేటు వద్దకు వచ్చిన ఆయనకు గజమాల వేసి స్వాగతం పలికారు. కాన్వాయ్‌పై నుంచే ర్యాలీగా చేగూర్ గేటు నుంచి కొత్తూరు వై జంక్షన్ వరకు వెళ్లారు. ఈ ర్యాలీలో నియోజకవర్గ నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శుభాకాంక్షల వెల్లువ

కడ్తాల్ : ఎమ్మెల్సీగా శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేసిన నవీన్‌కుమార్‌రెడ్డికి జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, గోపాల్, మంజుల, ప్రియ, నాయకులు వీరయ్య, చంద్రమౌళి, రమేశ్‌నాయక్, సాయిలు, గణేశ్‌నాయక్, వెంకటేశ్, ప్రసాద్, చందు, శివరాం, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

బొంగుళూరు ఆదర్శ పాఠశాల

బొంగుళూరు ఆదర్శ పాఠశాలలో..

దాహం..దాహం..

- 800 మంది స్టూడెంట్స్‌కు ఒక్కటే కుళాయి
- 11 ఏండ్లుగా నల్లా నీటితోనే దాహం తీర్చుకుంటున్న విద్యార్థులు
- పాలకులు సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల వేడుకోలు

ఆదిబట్ల, జూన్ 13 : ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగుళూరు ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. గత 11 ఏండ్లుగా నల్లా నీటితోనే దాహాన్ని తీర్చుకుంటున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ఈ పాఠశాలలో దాదాపు 800 మంది విద్యార్థినీవిద్యార్థులు చదువుతున్నారు. అందులో ఇంటర్ చదివే వందమంది విద్యార్థినులు హాస్టల్‌లో ఉంటున్నారు. ఈ స్కూల్‌లో 11ఏండ్ల కితం ప్రభుత్వం మంజూరు చేసిన కృష్ణా కుళాయి నీటితోనే సరిపెట్టుకుంటున్నారు. వారంలో మూడు రోజులే ఆ నీరు వస్తుండడంతో.. మిగిలిన రోజుల్లో తాగేందుకు.. వాడుకకు వాటర్ లేక విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. బొంగుళూరు ఆదర్శ పాఠశాలకు ప్రతిరోజూ కొంగరకలాన్, మంగల్‌పల్లి తదితర గ్రామాల నుంచి వందల సంఖ్యలో విద్యార్థినీవిద్యార్థులు చదువుకునేందుకు వస్తున్నారు. వారికి రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందిపడు తున్నారు.

నాడు ఎంపీగా హామీ.. నేడు మంత్రిగా ఉన్నా..

గతేడాది ఈ ఆదర్శ పాఠశాలలో ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేయగా దానికి అప్పట్లో ఎంపీగా ఉండి నేడు మంత్రిగా కొనసాగుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ సమస్యలను మంత్రి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. వారం రోజుల్లోనే నీటి సమస్యను పరిష్కరిస్తానని.. అందుకు బోరు మంజూరు చేస్తున్నానని హామీఇచ్చారు. కానీ ఏడాది గడిచినా హామీ మాత్రం నెరవేరలేదు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు..

పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నది. ఇప్పటికీ కృష్ణా వాటర్ కుళాయి నీటితోనే సర్దుకోవాల్సి వస్తున్నది. విద్యార్థుల సంఖ్య పెరుగుతుండడంతో తాగడానికి, కాలకృతాలు తీర్చుకునేందుకు నీళ్లు లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయాన్ని త్వరలోనే ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తా.

-లావణ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్

గ్రూప్-2, 3కు ఉచిత కోచింగ్

షాబాద్, జూన్ 13 : మైనారిటీ విద్యార్థులకు గ్రూప్-2, 3 పోస్టుల కోసం 45 రోజుల ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కోచింగ్ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని.. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్‌కార్డు, చదువుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల కాపీలు, బయోడేటా, రెండు పాస్‌పోస్టు సైజు ఫొటోలతో ఈ నెల 18లోపు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, రెండో అంతస్తు, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్, కొంగరకలాన్, ఇబ్రహీంపట్నంలో అందించాలన్నారు.

అధిక సాంద్రత పత్తిపై అవగాహన కల్పించాలి

ధారూరు, జూన్ 13 : వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో అధిక సాంద్రత పత్తిపై అవగాహన సదస్సులు నిర్వహించాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ అన్నారు. గురువారం కెరెళ్లి గ్రామంలోని రైతువేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం ఏరువాక కేంద్రం తాండూరు ఆధ్వర్యంలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రిసెర్చ్ ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా వ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయశాఖ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ లక్ష్మణ్ మాట్లాడుతూ కొన్నేండ్లుగా పత్తి దిగుబడి నిలకడగా ఉన్నదని.. దానిని పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అధిక సాంద్రత పత్తి అవసరాన్ని వివరించారు. ఈ సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను క్లుప్తంగా తెలియజేశారు. అనంతరం ఆపరాల పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంట యాజమాన్య చర్యలను రైతులకు వివరించారు. లింగాకర్షణ బుట్టలు వాడే విధానాన్ని.. దాని ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో తాండూరు శాస్త్రవేత్తలు సుధారాణి, డాక్టర్లు పరిమళ, రాజేశ్వర్‌రెడ్డి, యమున, లక్ష్మణ్, ఏడీఏ స్వరూప, వ్యవసాయ అధికారులు, విస్తరణాధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోపాల్

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, జూన్ 13 : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూల శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యూపీఎస్సీ-2025 కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు హైదరాబాద్, రాజేంద్రనగర్‌లో ఉన్న గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇస్తారని.. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలు మించి ఉండరాదన్నారు. అభ్యర్థులు http://studycircle.cgg.gov.in లో లాగిన్ అయ్యి, జూన్ 13 నుంచి జూన్ 30 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సూచనలకు http:// studycircle.cgg.gov.in లేదా ttp://twd.telangana.gov.in అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 6281766534 నంబరును ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 లోపు సంప్రదించాలన్నారు.

ఘనంగా టీటీడీ బ్రహ్మోత్సవాలు

హిమాయత్‌నగర్, లిబర్టీలోని తిరునిలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సకల దేవతలను బ్రహ్మోత్సవాలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణాన్ని వైభవంగా నిర్వహించారు. శేషవాహనంపై పద్మావతీగోదా దేవి సమేత శ్రీవారి ఊరేగింపు, హనుమంత వాహనంలో శ్రీవారిని ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

-హిమాయత్‌నగర్, జూన్ 13

రంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ సహాయ అధికారి వెంకటయ్య

కడ్తాల్, జూన్ 13 : గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని జిల్లా గిరిజన సంక్షేమ సహాయాధికారి (ఏటీడీవో) వెంకటయ్య అన్నారు. గురువారం సాయంత్రం మండల పరిధి, మైసిగండి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టిక, విద్యార్థులకు అందించే పాఠ్య,నోట్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల గురించి పాఠశాల హెచ్ఎం బాలరాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, వారు మరింత మెరుగ్గా రాణించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరం టెన్త్ పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హెచ్ఎం బాలరాజుతోపాటు ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినం దించారు. అనంతరం ఆయన మైసిగండి మైసమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కడ్తాల్ ఎస్టీ హాస్టల్ వార్డెన్ రాములు, ఉపాధ్యాయుడు నయిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి

మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఏటీడీవో వెంకటయ్య

విద్యావ్యవస్థను అస్తవ్యస్థం చేయొద్దు

- 'మన ఊరు-మన బడి'ని కొనసాగించాలి
- గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ వెంకటరమణారెడ్డి

రంగారెడ్డి, జూన్ 13 (నమస్తే తెలంగాణ) : తెలంగాణలో విద్యావ్యవస్థను అస్తవ్యస్థం చేయకుండా కాంగ్రెస్ పాలకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సత్తు వెంకటరమణారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. విద్యాశాఖ మంత్రి లేకుండా విద్యావ్యవస్థగాడిలో పడదని, సీఎం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్‌రెడ్డి సరిగ్గా శ్రద్ధ పెట్టకపోవడంతో అనేక తప్పులు దొర్లుతున్నాయన్నారు. చనిపోయిన టీచర్లకు మూల్యాంకనం డ్యూటీలు వేయడం, వారు విధులకు హాజరు కాలేదని షోకాజ్ నోటీసులు జారీచేయడం వంటి చర్యలతో విద్యావ్యవస్థ ప్రతిష్ఠ దిగజారుతున్నదన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీల్లో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర లేకుండా చేయడం కూడా సరైంది కాదన్నారు. ఇప్పటికే బోధిస్తున్న ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత అంశంలో మినహాయింపు ఇవ్వడం సబబుగా ఉంటుందన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం 5,698 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ పాలకులు.. కేవలం 11,000 పోస్టులకే పరిమితంచేసి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని విమర్శించారు. కళాశాలల విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు నిలిచిపోయి అవస్థలు పడుతున్నారని.. వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమం తో స్కూళ్ల రూపురేఖలు మారడమే కాకుండా మౌలిక వసతులూ సమకూరుతున్నాయన్నారు. భేషజాలకు పోకుండా ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం యథావిధిగా కొనసాగించాలన్నారు. విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

అమృతవల్లికి అంతర్జాతీయ అవార్డు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 13: మాతృభాష తెలుగులో రాణిస్తున్న ఏవీఎస్‌డీ అమృతవల్లిని మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్ అండ్ కల్చరల్ సంస్థ అంతర్జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. మన సంస్కృతి సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలుగు ప్రతిభ పరీక్షల్లో అమృతవల్లి వరుసగా ఆరుసార్లు విజేతగా నిలువడంతో పాటు సీబీఎస్ఈ పదోతరగతి తెలుగు సబ్జెక్టులో వంద మార్కులకు గాను 99 మార్కులు సాధించి అంతర్జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారని మన సంస్కృతి పరీక్షా సంచాలకుడు డాక్టర్ అనిల్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 17న కౌలాలంపూర్‌లో జరుగనున్న అంతర్జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో అమృతవల్లి పురస్కారాన్ని అందుకోనున్నట్లు అనిల్‌కుమార్ వెల్లడించారు.

నిమ్స్‌లో పార్కింగ్ దందా

- ఒక్కో వాహనం నుంచి రూ.2 వేలకు పైగా వసూలు
- రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు

ఖైరతాబాద్, జూన్ 13 : నిమ్స్ విస్తరణలో భాగంగా చదును చేసిన ఖాళీ స్థలంలో అక్రమ పార్కింగ్ దందా కొనసాగుతున్నది. వందలాదిగా వాహనాలను పార్కింగ్ చేస్తూ ప్రైవేట్ వెహికిల్ యజమానులు ఈ స్థలాన్ని ఇష్టారాజ్యంగా వినియోగించుకుంటున్నారు. అయితే ఈ వ్యవహారంలో కొందరు పార్కింగ్ ఫీజు రూపంలో లక్షల రూపాయలు దండుకుంటున్నట్లు సమాచారం. ఒక్కో వాహనానికి రూ.2 వేలకు పైగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో నిమ్స్ వైద్య సేవలను మరింత విస్తరించేందుకు 2వేల పడకలతో దశాబ్ది బ్లాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు 32 ఎకరాల 16 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలంలో 23,96,542.34 చదరపు అడుగులలో నిర్మించనున్న దశాబ్ది బ్లాక్‌కు అప్పటి ప్రభుత్వం రూ.1,571 కోట్లను మంజూరు చేసింది. నిర్మాణ పనులకు నోడల్ అధికారిగా నిమ్స్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్, మరికొందరు అధికారులను పర్యవేక్షణ కోసం నియమించారు. నిర్మాణ బాధ్యతలను మెఘా నిర్మాణ సంస్థకు అప్పగించారు. ఇదిలా ఉండగా, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా చదును చేసిన ఖాళీ స్థలం అక్రమ పార్కింగ్ దందాకు అడ్డాగా మారింది.ఈ వ్యవహారంలో కొందరు స్థానిక నాయకుల 'హస్తం' ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

ఆరేండ్లుగా దందా...

ఈ ఖాళీ స్థలంలో వందలాదిగా అంబులెన్సులు, పలు ప్రైవేట్ విద్యాసంస్థల వాహనాలు, బస్సులను పార్కింగ్ చేస్తున్నారు. ఆర్నెళ్లుగా ఇక్కడ పార్కింగ్ దందా నడుస్తున్నా నిర్మాణ బాధ్యతలను చూస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ పార్కింగ్ దందా ద్వారా కొందరు నెలకు సుమారు రూ.6 లక్షల నుంచి రూ.10లక్షలకు పైగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. రాత్రియ్యిందంటే చాలు కొందరు ట్రాన్స్‌జెండర్లు అక్కడ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి.

పార్కింగ్‌తో సంబంధం లేదు

ఖాళీ స్థలంలో పార్కింగ్ పెట్టుకునేందుకు నిమ్స్ ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. ఇప్పటికే ఆస్పత్రి స్థలంలో కూల్చివేయకుండా నిలిపివేసిన కూరగాయల మండి, ఇతర వ్యాపారులకు నోటీసులు సైతం జారీ చేశాం. పార్కింగ్ విషయం కూడా మా దృష్టికి వచ్చింది. కొత్త బ్లాక్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులకు ఇప్పటికే చర్యలు తీసుకోవాలని చెప్పాం. వెంటనే ఖాళీ చేయించాలని ఆదేశాలిచ్చాం.

-డాక్టర్ బీరప్ప, డైరెక్టర్ నిమ్స్

టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన

ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ పేరుతో అధునాతన బస్సు ఏర్పాటు



త్రీడీ ప్రింటర్‌కు ఏర్పాటు చేసిన పెన్ను



బస్సులో ఏర్పాటు చేసిన రోబో

ఖైరతాబాద్, జూన్ 13 : ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్..రోబోటిక్స్..త్రీడీ ప్రింటింగ్ తదితర టెక్నాలజీపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఎడు ధ్వజా అనే సంస్థ శ్రీకారం చుట్టింది. ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్‌వీల్స్ పేరుతో ఇప్పటికే ఓ అధునాతన బస్సును తయారు చేయగా దానిని ఈ నెల 10న సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. సాంకేతిక విజ్ఞాన భాండాగారంగా ఉన్న ఈ బస్సులో ఉన్న ప్రత్యేకతలు, విశేషాలను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎడుధ్వజా సంస్థ, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీఈవో మధులాశ్‌బాబు, సీటీవో పవన్ కుమార్ వివరించారు. 18 మంది ఇంజినీరింగ్ విద్యార్థుల ఆలోచన రూపమే 'ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్' అని అన్నారు. ఈ వాహనం తయారీకి అమెరికాకు చెందిన జార్జ్ మేషన్ యూనివర్సిటీ ఒక లక్ష డాలర్లు, తిరుపతికి చెందిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (టెక్నాలజీ బిజినెస్ ఇంక్యూబేటర్) తరపున రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించారని తెలిపారు. ఇందులో ఏఐ, కోడింగ్, ఏఆర్, వీఆర్ జోన్, వెథర్ స్టేషన్, ఏరో స్పేస్ టెక్నాలజీ, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్, ప్రోగ్రామింగ్ జోన్ ఉన్నాయని, త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీతో వస్తువుల రూపకల్పన, చేతి సాయం లేకుండానే పెన్నుతో కాగితంపై రాసే విధానాన్ని రూపొందించామని పేర్కొన్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ అండ్ మ్యాథమెటిక్స్ (స్టెమ్) సూత్రాన్ని అనుసరించి బస్సును రూపొందించామన్నారు. బస్సు మొత్తం అలెక్సా సూచనల ఆధారంగా నడుస్తుందని, విద్యుత్ సరఫరా మొత్తం వాహనంపై అమర్చిన సోలార్ ప్యానెల్‌తో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రసన్న, నాంది వెంచర్స్ కో ఫౌండర్ వికాస్ కాట్రగడ్డ తదితరులు పాల్గొన్నారు.